అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 27 జనవరి 2023 పేజీలు : 04

# ఘనంగా ఎగిరిన తిరంగా...

-నూతన జిల్లాలో ఉత్తేజంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
-ఆకట్టుకున్న శకటాలు
-282 మందికి అవార్డులు



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ దృశ్యం



**పుట్టపర్తి, జనవరి 26, ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవ వేడుకల తివర్ణ పతాకం రెపరెపలాడింది. గురువారం నాడు పుట్టపర్తిలోని శిరసాని హిల్స్ పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొని పతాకావిష్కరణ గావించారు. నూతనంగా ఆవిర్భవించిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత జాతి బానిస సంకెళ్ళ నుండి విముక్తి పొంది సంపూర్ణ స్వాతంత్రాన్ని సమూపార్జించిన కీర్తి ప్రతిష్టలను, అందుకు కారకులైన అమరులను స్మరించుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ఆయా ప్రభుత్వ శాఖల శకటాలను సాధించిన కీర్తి, ప్రతిష్టలను ఆశేషజనం ముందు విశేషంగా ప్రదర్శించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామ సచివాలయం, రెవెన్యూ, గ్రామ పంచాయతీ పోలీస్, ఉద్యాన శాఖ, అటవీ శాఖ, జలవనరుల శాఖ, ప్రకృతి పర్యావరణం, పర్యాటక శాఖ, మాతృశిశు సంక్షేమ శాఖ, వంటి అనేక శాఖల శకటాలను అద్భుతంగా ప్రదర్శించారు. పోలీస్ జాగిలాలు, బాంబు డిస్పోజబుల్, పోలీస్ రక్షకబటులు శాఖ, వంటి విభిన్న శాఖల పనితీరును అద్భుతంగా ప్రదర్శించారు. పుట్టపర్తిలోని శిరసాని హిల్స్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆహుతులను అలరించాయి.

## అభివృద్ధిలో శ్రీసత్యసాయి జిల్లాను అగ్రపథంలో నిలుపుదాం

-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ -ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లాను అభివృద్ధిలో అగ్రపథంలో నిలుపుదామని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పుట్టపర్తిలోని శిరసాని హిల్స్ పరేడ్ మైదానంలో ఉదయం 08:55 గంటలకు కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. పరేడ్‌ను వీక్షించి సాయుధ దళాల నుండి కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన తన సందేశాన్ని అందించారు. వరుణుడికరుణతో జిల్లా వ్యాప్తంగా జూన్ నుండి డిసెంబర్ వరకు 789.5 మి.మీ. వర్షపాతం నమోదు అవడంతో5.31 మీటర్ల భూగర్భ జల మట్టం పెరిగినట్లు తెలియజేశారు. రైతు భరోసా క్రింద ఈ యేడాది జిల్లా వ్యాప్తంగా 2,68,904 కుటుంబాలకు 308.18 కోట్లు లబ్ధి చేకూరిందని, విత్తు నుండి పంట అమ్ముకునే వరకు అన్నిరకాల సేవలను ఆర్‌బికెల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటనమోదు, ఉచిత పంటల బీమా, పంటనష్టపరిహారం, సున్నావడ్డీరుణాలు, ఉచిత విద్యుత్, పండ్లతోటల విస్తరణ, రక్షితసేద్యం, ఫారంఫాండ్స్,డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు, పుట్టు పురుగుల పెంపకం, షెడ్ల నిర్మాణం,పాడిరైతుల పంట్ల దళారీ వ్యవస్థను అరికట్టడం, తదితర వాటిని అమలు తీరును కలెక్టర్ వివరించారు. అలాగే నవరత్న పథకాల అమలులో భాగంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు, హౌసింగ్, పింఛన్ల పంపిణీ, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు, ఇరిగేషన్ క్రిందడిస్ట్రిబ్యూటరీ పనులు, నార్మల్ స్టేట్ ప్లాన్, నాబార్డు నిధులు, గ్రామ, వార్డు సచివాలయాలకు 5,860 ఉద్యోగాలు మంజూరు, ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్ శాఖ, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన క్రింద ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు ఆయా శాఖల ద్వారా చేకూర్చిన లబ్ధి, గర్భవతులు, బాలింతలు, శిశుమరణాల నివారణ, వైఎస్ఆర్ వాహన మిత్ర, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపన, వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం, స్కిల్ హబ్‌ల ప్రారంభం, రోడ్లు, భవనాల శాఖ ద్వాఆర చేపట్టిన పనులు, గడపగడపకు మన ప్రభుత్వం పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులు, పౌరసరఫరాల శాఖ ద్వారా అందిస్తున్న నిత్యవసర సరుకుల వివరాలు తదితర వాటిని కలెక్టర్ తమ ప్రసంగంలో తెలియజేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన ప్రగతి రథములో ప్రదర్శనలను కలెక్టర్ తదితరులు తిలకించారు. తదనానంతరం విద్యార్థినీ విద్యార్థులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తరువాత విశిష్ట సేవలు అందించిన జిల్లా, డివిజన్, క్షేత్ర స్థాయి అధికారులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంరతం జిల్లా కలెక్టర్, ఎస్‌పి, జాయింట్ కలెక్టర్‌లు వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలను హింసించే దుష్టచట్టం జీవో నెంబర్ వన్

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ




నిరసన తెలియజేస్తున్న సిపిఐ నేతలు

**అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త బ్యూరో**

ప్రజాస్వామిక హక్కులను కాలరాసే దుష్ట చట్టం జీవో నెంబర్ వన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బేషరతుగా ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ ఇతర పార్టీలు, ప్రజా కార్మిక, కర్షక సంఘాలు, పౌర హక్కుల నాయకులు సభలు, సమావేశాలు, ర్యాలీలు తదితర నిరసన కార్యక్రమాలుచేపట్టకూడదంటూ ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ వన్‌పై గురువారం అనంతలో వైసీపీ మినహా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజా తంత్ర వాదులు అర్ధనగ్న ప్రదర్శనతో తమ నిరసన గళాన్ని వినిపించాయి. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలోనిర్వహించిన ఈ కార్యక్రామనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాదాగాంధీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సరిపూటి రమణ, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కేంద్రంలోని జడ్పి ఎదురుగా ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సప్తగిరి సర్కిల్ కార్పోరేషణ్ కార్యాలయం వరకు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, శ్రీరాములు, రమణ, నారాయణాస్వామి, రాజేష్‌గౌడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుల్లాయ్‌స్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఆనంద్‌కుమార్, సంతోష్‌కుమార్, నాయకులు అల్లిపీరా, శ్రీనివాసులు, రామాంజినేయులు, జయలక్ష్మి, కుర్శిద, మల్లికార్జున, సిపిఎం నాయకులు నాపేంద్ర, రామిరెడ్డి, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శిలు శివ, పరమేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు శంకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మారుతికుమార్‌గౌడ్, వైసిపి మినహా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





జెండా వందనం చేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ప్రశంసాపత్రాలను అందజేస్తున్న కలెక్టర్





**అనంతపురం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త**

భారతదేశం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అనంతపురం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక పోలీస్‌పెరెడ్ గ్రౌండ్‌లో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి విచ్చేసి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి స్వాగతం పలకగా జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయుధ దళాలచే కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి సంక్షేమాలపై కలెక్టర్ ప్రసంగించారు. ఆ తర్వాత జిల్లా అభివృద్ధికి సంక్షేమానికి గుర్తుగా జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్ తమ శకటం ముందు ప్రదర్శనలో నడుస్తూ తమ శాఖ అభివృద్ధిని జిల్లాలోని రైతులు పండించిన ఉద్యానవన పంటలు పండ్ల రకాలు చిరుధాన్యాల పంటలు తమ శాఖ శకటంలో కన్నుల పండుగగా ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ప్రదర్శించిన శకటం ప్రేక్షకుల నుంచి ప్రశంసలు పొందింది. అలాగే జిల్లా వైద్యశాఖ ప్రదర్శించిన శకటం కూడా ప్రేక్షకుల నుంచి అభినందనలు చూరగొంది. వివిధ శాఖల శకటాలు ప్రగతి రకాలుగా ప్రేక్షకులకు కన్నుల పండుగగా ప్రదర్శించి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు పొందాయి. గణతంత్ర వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులు అభ్యంతరం కరతాల ధ్వనులతో వీక్షించారు. కూడేరు కళ్యాణదుర్గం, బుక్కరాయసముద్రం పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక విన్యాసాలు ప్రజలను మంత్రముగ్ధులను చేశాయి. కెఎస్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన కర్రసామును ప్రేక్షకులు కరతాల ధ్వనులతో అభినందించారు. అనంతరం జిల్లాలో విశిష్ట సేవలు అందించిన పోలీస్ రెవెన్యూ సర్వే మత్స్యశాఖ వ్యవసాయ శాఖ వైద్యశాఖ తదితర శాఖల అధికారులకు ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధిని సేవలను ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి ప్రభుత్వ శాఖల నుంచి లబ్దిదారులకు వివిధ పథకాల నుంచి లబ్ది చేకూరిన పత్రాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అత్యంత రంగురంగుల వైవిద్య భరితమైన ఏకరూప దుస్తులతో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రేక్షకుల నుంచి హర్షాతిరేఖాలతో కరతాల ధ్వనులతో అభినందనలు అందుకున్నాయి. అలాగే ఒంగోలు గిత్తలు, జిల్లా రైతుల గత వైభవంగా మిగిలిన పశుపోషణ సేద్యంలో ఎద్దుల పాత్రను సంప్రదాయ ప్రకృతి సేద్యాన్ని గుర్తు చేయగా గణతంత్ర వేడుకలు ప్రశాంతంగా వైభవంగా జరిగాయి.

## అనంతపురం జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం



ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ యస్.నాగలక్ష్మి

**అనంతపురం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ అక్షర క్రమంలో ముందుండే అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ నాగలక్ష్మి గణతంత్ర దినోత్సవం సందేశంలో పేర్కొన్నారు. కరుణతో జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురిసి సాధారణ గేయంగా నవరత్నాలలో భాగంగా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి 13500 అందిస్తూ ఈ ఏడాది రెండు లక్షల 83 వేల కుటుంబాలకు మున్నూట ఇరవై కోట్ల 41 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో జమా చేశామని తెలిపారు. వరునుడి కరుణతో జిల్లాలో 40.6 శాతం అధిక వర్షపాతం కుసి 3.80 మీటర్ల భూ గర్భ జలమట్టం పెరిగిందని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రతి రైతు కుటుంబానికి ఏటా 13500 అందిస్తూ రెండు లక్షల 83 వేల కుటుంబాలకు 320 కోట్ల 41 లక్షలు వారి ఖాతాల్లో జమా చేశామని తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు రైతుకు అవసరమయ్యే అన్ని రకాల సేవలు అందించే విధంగా గ్రామ స్థాయిలో 450 భరోసా కేంద్రాలు ద్వారా ఈ ఏడాది ఇప్పటి వరకు 8,654 మెట్రిక్ టన్నుల ఎరువులను ఈ రబి సీజన్‌లో 18047 మందికి నాలుగు కోట్ల 2 లక్షల రూపాయల రాయితీతో 17వేల 470 క్వింటాళ్ల వేరుశనగ, పప్పుశెనగ విత్తనాలను పంపిణీ చేశామని తెలిపారు. సున్నా వడ్డీ పథకం కింద 62వేల 390 మంది రైతులకు 13 కోట్ల 14 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమా చేశామని డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకం కింద 2021 రెండు లక్షల పైచిలుకు రైతులకు 628 కోట్ల 74 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో జమా చేశామని తెలిపారు. పంట నష్టపరిహారానికి సంబంధించి అధిక వర్షాల వల్ల నష్టపోయిన 3,392 మంది రైతులకు నాలుగు కోట్ల 83 లక్షల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. తొమ్మిది గంటల వ్యవసాయ విద్యుత్‌ను రైతులకు సరఫరా చేయడం కోసం 80 కోట్ల 77 లక్షల రూపాయల వ్యయంతో పనులు పూర్తి చేశామన్నారు. జిల్లాలో 2 లక్షల మూడువేల 6504 వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ప్రతిరోజు అంతరాయం లేకుండా నాణ్యమైన 9 గంటల క రెంటు సరఫరా చేస్తున్నామన్నారు. నూరు శాతం డ్రిప్పు వాడుతున్న జిల్లాగా మార్చే దిశగా 16వేల హెక్టార్ల లక్ష్యానికి 35 మంది రైతులు 49.98 హెక్టార్లకు డ్రిప్పు, స్ప్రింక్లర్లకు రాయితీలు పొందేందుకు రిజిష్టర్ చేసుకున్నారని తెలిపారు. ఇందులో 6,386 మంది రైతులకు 78 హెక్టార్ల విస్తీర్ణంలో సరఫరాకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్రంలోని జిల్లాను మొదటి స్థానంలో నిలిపామన్నారు. వరుసగా ఉద్యాన అభివృద్ధి మిషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి 7 కోట్ల 48 లక్షల రూపాయలతో పండ్లతోటల విస్తరణ రక్షిత సేద్యం ఇతర ప్రోత్సాహకాలు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద ఈ ఆర్థిక సంవత్సరంలో కూరగాయల పంటల అభివృద్ధికి ఒక కోటి 22 లక్షల రూపాయలతో సాగుకు చర్యలు చేపట్టామన్నారు. పరిశ్రమల విషయానికొస్తే వైఎస్ఆర్ జగన్న బడుగు వికాస పథకం కింద ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు స్థాపించిన 166 యూనిట్లకు 18 కోట్ల 46 లక్షలు ఇతరులు స్థాపించిన 39 యూనిట్లకు మూడు కోట్ల 46 లక్షల రాయితీలను మంజూరు చేస్తామన్నారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షా పథకం కింద వందేళ్ల తర్వాత గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ, వ్యయసాయేతర గ్రామకంఠం స్థిరాస్తులకు రి సర్వే చేయించి భూ హక్కు దారులకు శాశ్వత భూ హక్కు పత్రాలు అందించే కార్యక్రమం 1000 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. జిల్లా 503 గ్రామాలకు గాను 105 గ్రామాలలో డ్రోన్ ఫ్లైన్ చేశామని అన్ని గ్రామ పంచాయితీలకు వి సర్వే నిర్వహించి ప్రతి ఒక్కరికీ యాజమాన్య పత్రాలు అందజేశామన్నారు. జిల్లా అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్న జిల్లా మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు గౌరవ పార్లమెంట్ సభ్యులకు జిల్లా ప్రజా ప్రతినిధులకు గణతంత్ర్య దినోత్సవ శుభదిన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ ప్రజలకు న్యాయ సేవలు అందిస్తున్న జిల్లా జడ్జికి శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా ఎస్పీకి, సిబ్బందికి స్వచ్ఛంద సేవా సంస్థలకు మీడియాకు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని కలెక్టర్ సందేశంలో పేర్కొన్నారు.

## అక్కినేని తొక్కినేని..ఫ్లోలో వచ్చింది అంతే

- కాంట్రవర్సిపై బాలయ్య వివరణ

**హిందూపురం, జనవరి 26 ప్రభాతవార్త**

అక్కినేని తొక్కినేని అనేది ఏదో అలా ఫ్లోలో వచ్చేసింది అంతే నిజానికి అక్కినేనిని తాను బాబాయ్ అని ప్రేమగా పిలిచేవాడినని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వివరణ ఇచ్చారు. రెండు రోజుల క్రితం ఒక ఈవెంట్‌లో బాలయ్య మాట్లాడుతూ అక్కినేని తొక్కినేని అని వ్యాఖ్యలు చేయడం, తదుపరి అక్కినేని ఫ్యామిలీ స్పందించడం, అక్కినేని ఫ్యాన్స్ కూడా ఆందోళనలు చేస్తూ బాలయ్య క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఒక రోజు పర్యటన నిమిత్తం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంకు గురువారం బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి సమేతంగా వచ్చారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన కాంట్రవర్సి కామెంట్లపై మీడియా అడిగిన ప్రశ్నలకు బాలయ్య స్పందిస్తూ ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క యాసలో మాట్లాడుతుంటారన్నారు. ఎన్‌టిఆర్‌ను ఎన్‌టిఓడు నాగేశ్వరరావును నాగిగాడు అని అంటారన్నారు. నిజానికి వారి కుటుంబసభ్యుల నుండి అక్కినేని నాగేశ్వరరావుకు సరైన ప్రేమ లభించలేదన్నారు. తనతో ఆప్యాయంగా వుండేవారని తాను కూడా ప్రేమగా బాబాయ్ అని పిలిచేవాడినని చెప్పుకున్నారు. మొత్త ఓమీద తన కాంట్రవర్సి కామెంట్లను తెరదించే ప్రయత్నం బాలయ్య చేశారు.



హిందూపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**బొమ్మనహాల్, జనవరి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బొమ్మనహాల్‌లో నివాసం గల అశోక్ (26) ఉద్యోగిగా ఢిల్లీలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం నిర్వహించే వారని సంక్రాంతి పండుగకు స్వగ్రామం బొమ్మన హాళ్‌కు వచ్చి హోం ఫ్రం వర్క్ నిర్వహించే వారు. కంపెనీ విధుల్లో పని ఒత్తిడి పెరిగి మనస్తాపానికి గురై గ్రామానికి సమీపంలో గల హెచ్‌ఎల్‌సి కాలువ రెగ్యులేటర్ వద్ద పొలంలో క్రిమి సంహారక మందు తాగి సెల్ఫీ తీసుకుని స్నేహితులకు వాట్సాప్ పంపించారని సమాచారం. వాట్సాప్ చూసుకున్న స్నేహితులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తమై బళ్లారి నిమ్స్‌కు తరలించారని చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పై విషయమై ఏఎస్ఐ రమణాను కోరగా తండ్రి క్రిష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.



అశోక్ ఫైల్‌ఫోటో

02ATP27_02ATP27.qxd 26-01-2023 PM 10:24 Page 1



## ఉత్తమ ప్రజావైద్యాధికారి అవార్డు అందుకొన్న రాజేష్‌కుమార్


అవార్డు అందుకొంటున్న దృశ్యం

బ్రహ్మానముద్రం జనవరి 26 ప్రభాతవార్త, : మండలంలో ప్రజా వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న రాజేష్‌కుమార్ జిల్లా కలెక్టర్ చేతు లమీదుగా ఉత్తమ డాక్టర్ పూరస్కారం ను అందుకున్నారు, ప్రతి సంవత్సరం గనతంత్రదినోత్సవం సందర్భంగా ఉత్తమసేవలందించిన ఉద్యోగులకు అవార్డు ప్రదానంచేసే కార్యక్రమంలో భాగంగా బ్రహ్మసముద్రం మండలంలో జిల్లాలోనే అత్యధిక కాన్పులు చేసిన స్థానంలో రెండవ స్థానంలోనిలిచిన బ్రహ్మసముద్రం డాక్టర్ రాజేష్‌కుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం అందించారు.అవార్డు అందుకొన్న డాక్టర్‌కు పలువురు ధన్యవాదాలు తెలిపారు

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు


జండా అవిష్కరిస్తున్న ఎంపిపి,జడ్‌పిటీసి

బ్రహ్మసముద్రం జనవరి 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, జడ్‌సిటీసి ప్రభావతి అధ్వర్యంలో కార్యాలయంలో జండా అవిష్కరణచేసి 74వ గణతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహిచారు. మండల వ్యాప్తంగా అన్ని సచివాలయంలో సర్పంచ్ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవంను పురష్కరించుకొని జండా అవిష్కరణ చేశారు

## ఘనంగ గణతంత్ర దినోత్సవం


ఘణతంత్ర దినోత్సవ వేడుకల దృశ్యాలు

డి.హిరేహాళ్ జనవరి 26 ప్రభాతవార్త : మండలంలో 16 పంచాయతీల్లోని సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు వాణిజ్య సంస్థలు, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు మండల ప్రజా పరిషత్, రెవెన్యూ, పీహెచ్‌సీ, పోలీస్టేషన్లలో గురువారం 74వ ఘణతంత్ర దినోత్సవం ఘనంగ జరుపుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి నజ్రీన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఎంఈఓ తిమ్మప్ప, జెడ్పీటీసీ ఆసీనీబాను, ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి, మండల రెవెన్యూ కార్యాలయంలో డిటి బసవకుమార్, పోలీస్టేషన్లో ఎస్.ఐ.రామకృష్ణారెడి, పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, ఉద్యోగులు మువ్వన్నెల జండను ఎగరవేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలందు జాతీయ మువ్వన్నెల జండ రెపరెపలాడింది. ఈ సందర్భంగ మండలంలోని వివిధ పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్రరావు, జాఫర్, సూపరిండెంట్ బలరాంరావు, సిబ్బంది మహేష్, కిరణ్, ఎన్‌ఆర్‌ఈజీహెచ్ ఏపీఓ ఓబులప్ప, వైస్ ఎంపీపీ లింగప్ప, ఎంపీటీసీ రుద్రమ్మ, మైనార్టీ నాయకులు రహంతుల్ల, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైకాపా నాయకులు సింగాడి జగదీష్, నాగయ్య, సింగాడి మంజునాథ్, ఎరిస్వామి, ఖాశీంపీర దతితరులు పాల్గొన్నారు.

## లోకేష్ బాబు పాదయాత్ర అడ్డుకోవడానికే ఈ చీకటి జీవో

### - ఉమా మహేశ్వరనాయుడు జీవో ప్రతుల దగ్ధం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు పాదయాత్రను కుట్రపూ రితంగా అడ్డుకోవడానికి జీవో నెంబర్ వన్ తీసుకొచ్చారని టిడిపి కళ్యాణదుర్గం నియోజక వర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ ముందు గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చేసిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఎన్టీఆర్ భవన్ నుంచి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ వరకు వెళ్లి అక్కడ కూడా పూజలు చేసి జీవో నెంబర్ వన్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తేదేపా ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. లోకేష్‌బాబు పాదయాత్రను అడ్డుకోవడానికి కుట్ర పూరితంగా ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. అందుకే రాజ్యాంగాన్ని అమలు చేసిన ఈ రోజునే ప్రతులను కాలుస్తున్నామని వెంటనే ఈ జీవోను ఉపసంహరించు కోవాలని ఉమామహేశ్వరనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జీవో నెంబర్ I ప్రతులను చూపుతున్న దృశ్యం

## మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

శెట్టూరు, జనవరి 26 ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా ప్రతి పల్లెలో ప్రతి వాడలో ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి రాజ్యాంగ సృష్టికర్త అయినటువంటి డాక్టర్ బి.ఆర్.అంబద్కేర్ గురించి అందరూ ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని తాను రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పాటించి భారతదేశం యొక్క అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తెలియజేశారు. పాఠశాల పిల్లలు అయితే ఘనంగా అంబేద్కర్ గురించి వారివారి పరిధిలోని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్ ఆశయాల గురించి జనాలకు తెలియజేశారు.


మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీ చరణ్


పలు శుభకార్యాలలో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీ చరణ్

శెట్టూరు, జనవరి 26 ప్రభాతవార్త : మండలంలోని లక్షుం పల్లి గ్రామంలో జరిగిన టువంటి వైఎస్ఆర్‌సిపి నాయకుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఇమామ్ వలి సోదరుని కుమార్తె పెళ్లికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కె.వి. ఉషా శ్రీ చరన్ పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చెర్లోపల్లిలో వైఎస్ఆర్‌సిపి నాయకుని కుమారుడు పెళ్లికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తిప్పనపల్లి గ్రామంలో వైఎస్ఆర్‌సిపి నాయకుడు సిద్దప్ప నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సిపి మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్ ఎంపిపి ముత్యాలు, బసంపల్లి దేవిలాల్, గజ్జి వన్నూరుస్వామి, మిద్దె సుధాకర్, సింగరే వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మొదటి ర్యాంకుకు వంద సూత్రాలు పుస్తకాలు




కళ్యాణదుర్గం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దాదాపు 100 మంది బాలికలకు ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్ విద్యార్థులలో పరీక్షలు అనే భయాన్ని పోగొట్టడం కోసం రచించిన మొదటి ర్యాంకుకి వంద సూత్రాలు పుస్తకంను ఇవ్వడం జరిగింది. ఈ పుస్తకాలను తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన విద్యావారధి వ్యవస్థాపక అధ్యక్షులు జి.సుబ్బరాజు ఆర్థిక సహాయ, సహకారాలతో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరికీ పంపిణీ చేశారు. దుర్గం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు లయన్ శ్రీ కంబాల తిమ్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం.భాగ్యమ్మ తోపాటు ఉపాధ్యాయులు హనుమంతరెడ్డి, ఎరిస్వామి, ఉపాధ్యాయినులు శైలజా, అరుణ, నాగరత్నమ్మ, రుద్రమ్మ, పార్వతి, శ్యాంతమ్మ, గౌరమ్మ, శశిలత, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన ఉమా


గృహ ప్రవేశంలో పాల్గొన్న ఉమా తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 26 ప్రభాత వార్త : మున్సిపాలిటీ పరిధిలోని పార్వతి నగర్‌కు చెందిన శ్రీనివాసులు మణి ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశ పూజ కార్యక్రమానికి కళ్యాణ దుర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఉన్నం


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన హెచ్‌ఆర్ అనిల్‌కుమార్ ఆహ్వానం మేరకు వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపంలో జరిగిన ఆయన కుమార్తె నాగకావ్య వెడ్స్ శివకుమార్‌ల వివాహ వేడుకకు హాజరైన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిలు నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, విఆర్ఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


ఎండావందనం చేస్తున్న ఎంఇఒ నాగరాజు, తదితరులు

లేపాక్షి, జనవరి 26 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షితో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బాబు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నరసింహనాయుడు, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ మునీర్‌అహ్మద్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎంజెపి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రసాద్, నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ నాగరాజు, లేపాక్షి ఉర్దూ పాఠశాలలో ఎంఇఒ నాగరాజులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో దేశ నాయకుల చిత్రపటాలను ఊరేగించారు. ప్రధానోపాధ్యాయురాలు సుధామణి, కృష్ణమోహన్‌రెడ్డి, సాలమన్‌రాజు, చంద్రశేఖర్, శేషగిరిబాబు, తదితరులు పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీచైర్మన్ శ్రీనివాసులు, రామాంజినేయులు, సయ్యద్‌నిషార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు


ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఘన తంత్ర దినోత్సవ వేడుకలు

కణేకల్లు, జనవరి 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం 74 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోదుల చితపటాలను ఉంచి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండాను ఎగుర వేసి స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి అమరులైన స్వాతంత్ర్య సమయోదులు చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళుర్పించారు. దేశం కోసం వారు చేసిన పోరాటాలు స్మరించుకున్నారు. ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆయా కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులకు ఉత్తమ పురస్కారాలు


కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు

హిందూపురం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : గణతంత్రాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవలు అందించినందుకు పలువురు అధికారులకు గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ బసంత్ కుమార్ చేతుల మీదుగా పలువురు అధికారులు పురస్కారాలు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, మోటర్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమణ, రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లు, సెబ్ సిఐ లక్ష్మీదుర్గయ్య, వివిధశాఖల అధికారులు వున్నారు. అదేవిధంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్రవేడుకల్లో హిందూపురం మండల సర్వేయర్ మున్సిపల్ కమీషనర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.


పురస్కారం అందుకుంటున్న ఎంవిఐ రమణ

## వైభవంగా శివలింగ ప్రతిష్ఠాపన


శివలింగానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : పట్టణంలోని త్యాగరాజన గర్‌లో పునర్‌నిర్మించిన శ్రీఉమానర్మదేశ్వర ఆలయంలో గురువారం వైభవంగా శివలింగ ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు అన్నదానం


అన్నదానం చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో గురువారం మండీమర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతులకు అన్నదానం నిర్వహించారు. మార్కెట్‌యార్డులో చింతపండు వ్యాపారం ప్రారంభమైన సందర్భంగా ఇక్కడికి వచ్చే రైతులు, హమాలీలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్యాంబాబు, కార్యదర్శి దీపక్, సభ్యులు, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


జెండా ఎగురవేస్తున్న ఇఇ భూపతి

హిందూపురం టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ డివిజన్ కార్యాలయంలో ఇఇ భూపతి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ వెంకటేశ్వరరావు, అధికారులు, సిబ్బంది గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన లైఫ్‌వరల్డ్ చారిటబుల్‌ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్‌కుమార్, బిఎస్ విద్యాసాగర్ తదితరులకు అవార్డులు అందచేసి సన్మానించారు.

## మారెన్న మాతృ మూర్తి మృతి


అత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

కణేకల్లు, జనవరి 26 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు మారెన్న మాతృ మూర్తి గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈ సందర్భంగా మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆమె మృత దేహానికి పూల మాలలు వేసి నివాళుర్పించి స్మశాన వాటిలో అంత్య క్రియల్లో పాల్గొన్నారు.

## నేడు కళ్యాణోత్సవం

వరిగి, జనవరి 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి కళ్యాణం జరగనుంది. ఈ కళ్యాణోత్సవం, షష్టి వేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


జెండాఎగురవేస్తున్న కలుగోడు సర్పంచు కవితమ్మ


జెండా వందనం చేస్తున్న ఎస్ఐ సునీత

గుమ్మఘట్ట, జనవరి 26 ప్రభాతవార్త : చాలా సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాటం తర్వాత భారతదేశం స్వాతంత్ర్య పొందిన తర్వాత భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గుర్తు చేసుకోవడానికి ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారని ఎస్సై సునీత పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రిలో రెవెన్యూ, ఎండిడిఓ కార్యాలయంలో సచివాలయంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఎస్సై సునితమాట్లాడుతూ.. భారతరిపబ్లిక్‌యొక్క చారిత్రాత్మక ఆవిర్భావానికి నాంది పలికింది. ఆ తర్వాత జనవరి 26వ తేదిని జాతీయ సెలవు దినంగా ప్రకటించి భారత గణతంత్ర దినోత్సవంగా గుర్తించారని సూచించారు. కలుగోడు సర్పంచు కవితమ్మ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ సెల్యూట్ చేసే రోజు ఇదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల మండల అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, సర్పంచులు ఎంపిటిసిలు, సచివాలయసిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు


మువ్వన్నెల జెండా ఎగుర వేస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, జనవరి 26 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు శ్రీనివాసులు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ షకీలా బేగం, పిహెచ్‌సిలో డాక్టర్ మల్లేశ్వరి, పశువైద్య శాలలో డాక్టర్ వెంకటరెడ్డి, వైకెపి కార్యాలయంలో లక్ష్మి, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, బిసి హాస్టల్‌లో వార్డెన్ కుళ్లాయిస్వామి, సచివాలయాలలో సంబంధిత అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం రాజ్యాంగాన్ని నిర్మించిన బిఆర్. అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధుల గురించి వారు వివరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ , జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ కార్తిక్



ప్రశంసాపత్రం అందుకుంటున్నకమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్, ఎస్ఐ వెంకటరమణ

పెనుకొండ, జనవరి 26ప్రభాతవార్త : భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కార్తిక్ నేతృత్వంలో డివిజన్ పరిధిలోని తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు రెవెన్యూ అధికారులతో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. నగర పంచాయితీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ, చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్ కౌన్సిలర్లు నాయకులు జయరెడ్డి తదితరులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాను ఎగురవేసి అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. జిల్లాల విభజన అనంతరం జరుపుకుంటున్న మొట్టమొదటి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, నాడు–నేడు విద్య, రీ సర్వే, ఫిష్ ఆంధ్ర, పింఛన్ కానుక, జగనన్న తోడు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ తదితర కార్యక్రమాలను ప్రధానంగా పేర్కొంటూ సబ్‌కలెక్టర్ ప్రసంగించారు. అదే విధంగా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి ఆధ్వర యంలోజాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రగతి గ్లోబల్ జైన్ పాఠశాలల విద్యార్థులు పట్టణ పురవీధుల గుండా జాతీయ జెండాను జాతీయ నాయకులచిత్రపటాలను ఊరేగించి వేడుకలు నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్తిక్, కమిషనర్ వంశీ కృష్ణభార్గవ్, ఎస్సై వెంకటరమణలకు ఉత్తమ సేవా అవార్డులు ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చేతులు మీదుగా పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదే విధంగా వినుకొండ నగర పంచాయితీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ఉత్తమ సేవలకు గాను శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కియా ఎస్ఐ వెంకటరమణ విధుల్లో ఉత్తమ ప్రతిభ కర్మలు ఇచ్చినందుకు ఆయనకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా అవార్డును అందించారు.

## పుట్టపర్తి వైసిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు


గణతంత్ర దినోత్స వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి, జనవరి 26, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని వైసిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు వేడుకల్లో పాల్గొన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా త్రివర్ణపతాకాన్ని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతజాతికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సమూపార్జించిన మహనీయులు త్యాగధనులన్నారు. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మన విధి అన్నారు. ఎందరో త్యాగధనుల పుణ్యఫలమే మన నేటి స్వాతంత్ర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల్లో చైతన్యానికి కృషి

### - ఉత్తమ అవార్డు గ్రహీత సురేష్‌కుమార్


కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సురేష్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి: వినియోగదారుల్లో చైతన్యం తీసుకురావడానికా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వినియోగదారుల సమాఖ్య అధ్యక్షులు జి.సురేష్ కుమార్ తెలియజేశారు. గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ చేతుల మీదుగా వినియోగదారుల రత్న అవార్డును తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల సంఘాలను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాల పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. వినియోగదారులకు సంబంధించిన శాఖలను సమన్వయం చేసుకొని ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్‌చేతన్, డిఎస్ఓ తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కల్తీ ఆహారం వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారికి శిక్ష పడే విధంగా కృషి చేస్తానన్నారు. వినియోగదారులు ఏదైనా వస్తువులు కొనుగోలు చేసినట్లయితే తప్పకుండా రసీదు తమ వద్ద ఉంచుకొని ఏదైనా మోసం జరిగిందని తెలిస్తే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చన్నారు.

# ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

- ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి
- గడపగడపలో కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి




ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, నేతగాళ్లు నేసిన పట్టు చీరను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.

**అనంతపురం రూరల్,జనవరి26(ప్రభాతవార్త):** రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ ఫలాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందివడంతో ప్రభుత్వం పట్ల రాష్ట్రంలోని ప్రజలందరు సంతృప్తిగా ఉన్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ అంజినేయులు యాదవ్, మండల, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలను అడగడంతో వారి నుంచి విశేష స్పందన రావడం జరిగింది.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు. ప్రజలకు ఏమి కావాల్లో ముందుగానే అంచనా వేస్తు జగనన్న వివిధ సంక్షేమ పథకాలు చేపట్టడడం జరుగుతుందన్నారు.కొంత మంది నాయకలు పాదయాత్రల పేరుతో మబ్బిపెట్టడానికి రావడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉంటు ఎవరు వారి మాయలో పడోద్దని కోరారు.2024 ఎన్నికల్లోజగనన్నకు మరో అవకాశం ఇవ్వాలనిప్రజలనుఆయనకోరారు. కార్యక్రమంలో బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, ఎంపిపి గుజ్జులవరలక్ష్మి ఈశ్వరయ్య, తోగటకార్పోరేషన్‌డైరెక్టర్ పూజరిప్రభావతి, మాజీమార్కెట్‌యార్డ్‌చైర్మన్‌గోపాల్‌రెడ్డి, డ్పటిసిచంద్రకుమార్, కన్వీనర్‌పవన్‌కుమార్, ఎంపిటిసి లుగౌస్, వైకాపానాయకులు, పూజరిరామ్మోహన్, జయ కృష్ణారెడ్డి, వై.రామకృష్ణరెడ్డి, బానుకోటశివ, ఉట్టీబాల కృష్ణ, డీలర్లురామాంజినేయులు, అశోక్‌ఆనందరెడ్డి, నాయకులుఓబిరెడ్డి, లాల్‌స్వామి, రామకృష్ణరెడ్డి, వడ్డేలింగమయ్య, నబీరసూల్,చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు ఎంపిడిఓబాబాఫకృద్దీన్, శ్రీవాసులురెడ్డి, వెంకటేశ్వరప్రసాద్,వెంకటస్వామి,అంజినేయులు,సోమశేఖర్,పవన్,మనోజ,సత్యనారాయణ,దివాకర్,చంద్రకళ,పంచాయితీకార్యదర్శిరామకృష్ణ,విఆర్‌ఓరమేష్,స్థానికనాయకులు,సచివాలయసిబ్బంది,వార్డుసభ్యులు,వలంటర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం రేంజ్ డిఐజి

- అనంతపురం రేంజ్ కార్యాలయంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి తదితరులు

**అనంతపురం న్యూ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త**

అనంతపునరం రేంజ్ కార్యాలయంలో డిఐజి ఎం.రవిప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రేంజ్ పరిధిలోని ప్రజలకు, పోలీసులకు గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశ్యారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని అనంతపురం రేంజ్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి ఆనందోత్సవాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడానికి ప్రదాన కారణం ఏంటంటే 1947 ఆగస్టు 15న మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మన దేశానికి సొంత రాజ్యాంగం లేదన్నారు. భారతరాజ్యాంగాన్ని రూపొందించడానికి డ్యాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారన్నారు. భారతరాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందన్నారు. అప్పుడు జనవరి 26, 1950న భారత రాజ్యాంగం దేశం మొత్తం అమలులోకి వచ్చిందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని, స్ఫూర్తి దాయకమన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంలు మన రాజ్యాంగ మూల స్తంభాలన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చాక ప్రజా పరిపాలన వ్యవస్థ కలిగిన గణతంత్ర దేశంగా విరాజిల్లుతోందన్నారు. భారత రాజ్యాంగం రూపకర్తలు, దేశం కోసం త్యాగాలు చేసిన జాతీయ నాయకుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జాతీయత కోసం పాటుపడిన త్యాగ ధనుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. మనం ఇంతగా స్వేచ్ఛగా, ధైర్యంగా బతకడానికి మన దేశ సైనికులు, మన దేశ స్వాతంత్ర్య పోరాటధీరులు ముఖ్య కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, డిఐజి కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకే కొత్త సబ్‌స్టేషన్‌ల నిర్మాణం

- రూ. 2.2 కోట్లతో 33/11 కేవి పనులకు శంకుస్థాపన
- ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**బత్తలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

వ్యసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చే క్రమంలో భాగంగానే రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం కొత్త సబ్‌స్టషన్‌ల ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అప్పరాశ్చెరువులో నూతనంగా రూ. 2.2కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 33/11కేవి నూతన సబ్‌స్టేషన్‌కు భూమి పూజ్ కార్యక్రమం అనంతపురం ఎస్ఈ ఆపరేషన్స్ సురేంద్ర అధ్యక్షతన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హజరైన ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన, కోతలు లేని కరెంటును అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో ఆర్బీకేల ఏర్పాటు, పండించిన పంటకు మద్దతుధర, వ్యవసాయంలో అనుసరించాల్సిన పద్దతులు తెలియజేసేందుకు ఆర్బీకేలలో వ్యవసాయ సహాయకులను నియమించారన్నారు. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్లు అందించామన్నారు. ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు 1912కు ఫోన్ చేస్తే పరిష్కారం చూపుతారన్నారు. ఉచితంగా విద్యుత్‌ను అందిస్తూ రైతులకు మంచి చేస్తున్న ప్రభుత్వం మనదేనన్నారు. రైతులు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని పంటలు పండించి సమాజానికి ఉపయోగపడాలన్నారు. రైతే రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమన్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని ఉచితంగా అందించిన దాతలు వెంకటరంగారెడ్డి, ఉపేంద్రరెడ్డిలు అభినందనీయులన్నారు. లక్షలలో ధర పలుకుతున్న భూమిని ఉచితంగా ఇవ్వమంటే మాటలు కాదన్నారు. ఈ సందర్భంగా వారిని పూలమాలలు వేసి, శాలువాకప్పి అభినందించారు. అనంతరం సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఏకు నాయకులు, గ్రామస్థులు ఘణస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజెక్టర్ శివప్రసాదురెడ్డి, ఈఈ ఆపరేషన్స్ జెవి రమేష్, ఈఈ కన్‌స్ట్రక్షన్స్ మోహన్‌కుమార్, ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపిపి గుర్రం వనజ, సర్పంచు శారదమ్మ, జెడ్పిటిసి కోటి సుధ, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సభ్యులు బగ్గిరి త్రివేణి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ట్రాన్స్ కో ఏఈ శివయ్య,ఇతర శాఖల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్ పనులకు భూమిపూజ చేస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి

# కుందుర్పి శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి



రథోత్సవాన్ని లాగుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**కుందుర్పి, జనవరి 26 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మివేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి యేటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన బ్రహ్మరథోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుటూ ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. బ్రహ్మరథంను గ్రామస్తులు, భక్తులతో కలిసి ఆ గోవిందనామ స్మరణ చేస్తూ బ్రహ్మ రథంను మంత్రి లాగారు.

# భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ సౌభ్రాతృత్వానికి నిదర్శనం

- గణతంత్ర దినోత్సవంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి



మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, జనవరి 26 ప్రభాతవార్త** : భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ సౌభ్రాతృత్వానికి నిదర్శనమని ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని కదిరి మున్సిపల్ కార్యాలయంలో, ఉర్దు పాఠశాలలో, దారుల్ ఉలుమ్ మదరసాల్లో ముప్వన్నెల జెండాను ఎమ్మెల్యే ఎగుర వేశారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. సర్వమతాలు, సర్వ సాంప్రదాయాలు, విభిన్న సంస్కృతుల కలబోతలు భారత దేశం అతి పెద్ద ప్రజా స్వామ్య దేశంగా రూపు దిద్దుకుందన్నారు. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగాన్ని అమలు పర్చుకుని ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగ దేశంగా భారతదేశం పేరు ప్రఖ్యాతలు గడించిందన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నేడు ఆ హక్కులను వినియోగించుకునిర భారతదేశం పురోగమన దిశగా దూసుకుపోతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్‌లు కొమ్ముగంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కమిషనర్ చక్రవర్తి, కౌన్సిలర్లు కిన్నెర కల్యాణ్, కాశీం, మురళీ, రంగారెడ్డి, కన్వీనర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సృష్టికర్తకు నివాళులు అర్పిస్తున్న మంత్రి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి తదితరులు

**శెట్టూరు, జనవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాన కూడలిలో ఉన్నటువంటి డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, పాలాభిషేకం చేసి తరువాత పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డా.బిఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని తెలియజేశారు. అంతకు ముందు మంత్రిని గ్రామ సర్పంచు ఎంపిటిసిలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పూజారి చిట్టెమ్మ, వైస్‌ఆర్‌సిపి మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్‌ఆర్‌సిపి యూత్ అధ్యక్షులు ముత్యాలు, ఫీల్డ్ అసిస్టెంట్ విరూపాక్షి, నాయకులు గజ్జి వన్నూరుస్వామి, దేవిలాల్, ప్రసాద్ సింగర్ వన్నూరుస్వామి, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రరటి పుల్లప్ప చౌదరి ఎంపిక



పుల్లప్ప చౌదరి

**రొద్దం, జనవరి 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ ఎన్నో ఏళ్లుగా టిడిపి పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని టిడిపి పార్టీ లో పని చేస్తున్న రొద్దం మండలం ఆర్ కొట్టాల గ్రామానికి చెందిన పుల్లప్ప చౌదరిని రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరిగా, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ఎంపికై చేశారు.ఈ సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, అధ్యక్షులు అచ్చంనాయుడు,శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథిలకు పుల్లప్ప చౌదరి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి తరువాత ప్రజలు, కార్యకర్తలు చాలా ఇబ ్బందులకు గురి చేసారన్నారు. రాబోవు రోజుల్లో టిడిపి అధికారంలోకి రావటానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు.

# జగన్ ప్రభుత్వంపై జనం తిరగబడాలి

- నాకు 60 ఏళ్లు వచ్చాయని ఎవడైనా అంటే దబిడిదబిడే
- హిందూపురం పర్యటనలో ఎమ్మెల్యే బాలకృష్ణ



చిన్నారులతో బాలకృష్ణ

**హిందూపురం, జనవరి 26 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలంతా ఏకమై తిరగబడాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం వివిధ కార్యక్రమాల్లో విస్తృతంగా బాలయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో బాలయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేగా పనిచేసిన మహానేత తన తండ్రి ఎన్‌టి రామారావు ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసి ఎన్నో సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అన్ని దానాల్లోకెళ్లా విద్యాదానం గొప్పదన్నారు. ఈ రోజు సుదినం వసంతపంచమి మహాసరస్వతి కటాక్షం విద్యార్థులందరికి వుండాలన్నారు. అదేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అన్నారు. అయితే మన రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావడంలేదని జగన్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు కియా కార్ల పరిశ్రమ, అనేక ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో జాబ్స్ లేవు, నోటిఫికేషన్లు లేవు, పరిశ్రమలు లేవు, రతనాల రాయల సీమలో జనం వలసబాట పట్టారని ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఎక్కడా అభివృద్ధి లేదని కనీసం గుంత లు కూడా పూడ్చలేని దుస్థితిలో ప్రభుత్వం వుందన్నారు. మరో కార్యక్రమంలో మాట్లాడుతూ నాకు 60 ఏళ్లు వచ్చాయని ఎవడైనా అంటే వాడికి దబిడిదబిడే అని వార్నింగ్ ఇచ్చారు. అదేవిధంగా సరస్వతి విద్యామందిరంలో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, కస్తూరిబా పాఠశాలల్లో కంప్యూటర్లు, డెస్క్‌టాప్‌లు, మహిళా ప్రభుత్వ కళాశాలకు పెన్సింగ్ ఏర్పాటు, లేపాక్షి మండలం గలిబిపల్లిలో టిడిపి రాజ్యసభ సభ్యుని 30 లక్షల నిధులతో తారురోడ్డు నిర్మాణం పనులను బాలయ్య ప్రారంభించారు. అంతకుమునుపు టిడిపి నేత అంబికా లక్ష్మినారాయణ కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే బాలయ్య సతీసమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు తారకరత్న కూడా హాజరయ్యారు. కాగా మధ్యాహ్నం నూతనంగా నిర్మించిన శ్రీఉమానర్మదేశ్వర ఆలయానికి వెళ్లి శివలింగ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్నారు. సాయంత్రం మెయిన్‌బజార్‌లో రోడ్‌షో ద్వారా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనంపై నిల్చుని ఇదేం ఖర్మ బ్రోచర్‌ను చేతబట్టుకుని ముందుకు వెళుతున్న సమయంలో రెండుమార్లు అదుపుతప్పి పడబోగా కార్యకర్తలు పట్టుకున్నారు. ఈ కార్య క్రమాల్లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, జెవి అనిల్‌కుమార్, నాగరాజు, బేవనహళ్లి ఆనంద్, కొల్లకుంట అంజనప్ప, అశ్వర్థరెడ్డి, కౌన్సిలర్లు, కన్వీనర్లు, నాయకులు, ఎన్‌బికె ఫ్యాన్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

**లేపాక్షి, జనవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని గలీచిపల్లి రహదారి నిర్మాణానికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం భూమిపూజ చేశారు. రాజ్యసభ సభ్యులు కనకమేడల రవికుమార్ ఎంపి నిధులతో రహదారి నిర్మాణం ఏర్పాటు కానుంది. గత ఐదు సంవత్సరాలుగా ఈ రహదారి నిర్మాణానికి పలు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఎట్టకేలకు ఎంపి నిధులతో నిర్మాణం కానున్న ఈ రహదారికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ హిందూపురం ప్రజలు మా కుటుంబం మీద నమ్మకంతో నను ్న గెలిపించారన్నారు. ఇప్పటికే హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి తమవంతు కృషి చేశామన్నారు. హిందూపురం నియోజకవర్గంలో మారుమూల గ్రామాల్లో కూడా ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించేందుకు అంబులెన్స్ వాహనాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హిందూపురం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, నాగలింగారెడ్డి, మారుతిప్రసాద్, చాకలి రవి, మాలక్క, ఆంజనేయులు, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, సుబ్రమణ్యం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ సేవలు అభినందనీయం

## 74వ గణతంత్ర వేడుకల్లో అవార్డులు ప్రదానం

**అనంతపురం కలెక్టరేట్, జనవరి26, ప్రభాతవార్త**

ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తు, మీ అత్యుత్తమైన సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం పోలీసు పరేడ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి లతో కూడిన ప్రజాప్రతినిధులు, ఎస్పీ కాగినెల్లి ఫక్కీరప్ప,జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్, జిల్లా ఉన్నతాధికారులతో, సాధారణ పౌరుల సమక్షంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను అవిష్కరణ చేశారు. అనంతరం జిల్లాల విభజన అనంతరం మెట్టమెదటి గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో భాగంగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలకు, ప్రభుత్వ కార్యాలయాల్లో విధుల పరంగా ఉత్తమ సేవలు కనబరిచిన 360మందికి, అవార్డులను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు. అందులో భాగంగా గ్రామీణాభివృద్ది శాఖ శకటానికి మెదటి బహుమతిగా అందుకున్నారు డ్వామా పీడీ నరసింహా రెడ్డి. హౌసింగ్, అహూడా ఏర్పాటు చేసిన శకటాలకు వరుసగా రెండు, మూడు బహుమతులు దక్కించుకున్నారు. డ్వామా, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ శకటాలకు ప్రోత్సాహక బహుమతులు దక్కించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బుక్కరాయసముద్రం కేజీబీవీకి మెదటి బహుమతి దక్కించుకోగా దేశభక్తిని పెంపొందించే విధంగా వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యలయాల్లో ఉత్తమ సేవలు కనబరిచిన 74శాఖల్లోని 360మంది ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు డీప్యూటి తాహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చెన్నకేశవులు, లీలాకాంత్, ప్రభంజన్ రెడ్డి, హరిప్రసాద్‌లకు, సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న నవీన్ కుమార్, భారతికి అటెండర్లు ఆక్రమ్, నాగరాజు, వీడియె కాన్ఫిరెన్ ఇంజనీర్ హాజివలి అందుకున్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు నిర్వహిస్తున్న 11మంది ఉద్యోగులకు, జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని 3మందికి అనంతపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 14మందికి, కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 9మందికి, గుంతకల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పరిధిలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురికి, జిల్లా పౌరసరఫరా శాఖలోని ముగ్గురు డిప్యూటీ తాహాశీల్దార్లకు, జిల్లా సర్వే, భూ రికార్డుల విభాగానికి 6మందితో పాటు తదిదర శాఖల్లోని ఉద్యోగులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహితీ, అహుడా చైర్‌పర్సన్ మహాలక్ష్మి శ్రీనివాస్, నాటక అకాడమి చైర్‌పర్సన్ హరిత తదితర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, డివిజనల్ అధికారులు, మండలాధికారలు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# ప్రజా సంక్షేమ యాత్రకు పట్టాభిషేకం

- తరలివచ్చిన అభిమానం..తరించిన నాయకత్వం..! - మొదటి రోజు పెల్లుబికిన ఉత్సాహం..ఉల్లాసం..!




మహిళాభిమానం మెండుగా సాగిన పాదయాత్ర,ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెంట వైకాపా జిల్లా అధ్యక్షులు నరసింహయ్య

**తాడిపత్రి, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకుంటూ.. జనంలో ఉన్న అభిమానాన్ని రెట్టింపు చేసుకుంటూ సాగిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ యాత్రకు గురువారం ప్రజలు పట్టాభిషేకం చేశారు. పెద్దవడుగూరు మండలం కాసేపల్లిలోని సుంకులమ్మ, సీతారాములు, శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన తర్వాత ఎమ్మెల్యే యాత్ర ప్రారంభమైంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కాసేపల్లికి చేరుకోగానే మహిళలు హారతులు పట్టి, పూలు చల్లి ఘనంగా స్వాగతం పలికారు. వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ వీరాంజినేయులు, టెక్ కళాశాల రమేష్‌రెడ్డి వంటి నాయకులు పాదయాత్రలో పాల్గొని ఎమ్మెల్యే పెద్దారెడ్డికి శుభాభినందనలు తెలిపారు. మహిళలను, రైతులను ఆప్యాయంగా పలకరిస్తూ పక్క మండలాలల నుంచి తరలివచ్చిన అభిమానులు తోడుగా ఎమ్మెల్యే యాత్ర ముందుకు సాగింది. మొదటి రోజు యాత్రలో భాగంగా కాసేపల్లి, గుత్తి అనంతపురం, కొత్తపల్లి, విరుపాపురం మీదుగా అవులాంపల్లికి చేరుకుంది. ఎమ్మెల్యే వెంట యాత్రలో పాల్గొన్న వారిలో మార్కెట్ యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, నాయకులు గూడూరు సూర్యనారాయణరెడ్డి, శరభారెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి, కందిగోపుల మురళి, సజ్జలదిన్నె రాజు, హరినాథరెడ్డి, వెన్నపూస వెంకట్రామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, కంచం రామ్మోహన్‌రెడ్డి, ఆలూరు రామేశ్వరరెడ్డి, బాణా నాగేశ్వరరెడ్డి, సర్పంచులు సంజీవరాయుడు, పద్మనాభరెడ్డి, తలారి నాగేష్, వెంకటస్వామి గౌడ్, రామకృష్ణ పరమహంస, రషీద్, రంగనాయకులు రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

**ఃచేతులు మార్చడం..చేజిక్కించుకోవడం జేసీపీఆర్ ఆనవాయితీ..!-ఎమ్మెల్యే పెద్దారెడ్డి.**

యాత్రలో భాగంగా పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడుతూ బంజరు భూములు, వంకలు, వాగులపై కన్నేయడం కాజేయడం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి అలవాటని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల రిజిస్ట్రేషన్‌ల రూపంలో నాలుగైదు చేతులు మార్చడం చేజిక్కించుకోవడం అతనికి ఆనవాయితీ అని ఎమ్మెల్యే విమర్శించారు. ఉనికిని చాటుకోవడానికో..ప్రచారం కోసమో ఇలా మీడియా ముందుకు వచ్చి నోరు పారేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా బుద్ది మార్చుకొని ప్రజల మనసును గెలిచే ప్రయత్నం చేస్తే బాగుంటుందని తెలిపారు. తాడిపత్రిలో మరోసారి వైకాపా జెండా ఎగురవేయడం ఖాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.